# Press Note

March 03, 2020

**Attributable to Raveesh Kumar, Official Spokesperson, MEA**

# ప్రెస్ నోట్

మార్చి 03, 2020

**ఎంఈఏ అధికార ప్రతినిధి రవీశ్ కుమార్ మాటలు**

పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ) 2019కి సంబంధించి భారత సుప్రీంకోర్టులో ఇంటర్వెన్షన్ అప్లికేషన్ దాఖలు చేసినట్టు ఐకరాజ్యసమితి మానవహక్కుల కార్యాలయం నిన్న సాయంత్రం జెనీవాలోని మన శాశ్వత మిషన్కు తెలియజేసింది.

2. పౌరసత్వ సవరణ చట్టమన్నది భారతదేశపు అంతర్గత వ్యవహారం, చట్టాలు చేసేందుకు భారత పార్లమెంట్కు సార్వభౌమ హక్కు ఉంది. భారత సార్వభౌమత్వానికి సంబంధించిన వ్యవహారాల్లో ఏ విదేశీ పక్షానికి జోక్యం చేసుకునే అధికారం లేదని మేము గట్టిగా నమ్ముతున్నాం.

3. సీఏఏ అన్నది రాజ్యాంగపరంగా చెల్లుబాటు అవుతుందని, మా రాజ్యాంగ విలువలకు అది కట్టుబడి ఉందని మేము స్పష్టం చేస్తున్నాం. భారత విభజన విషాదం నుంచి చోటుచేసుకున్న మానవ హక్కుల సమస్యలకు కట్టుబడి ఉండాలన్న మా దీర్ఘకాలిక జాతీయ నిబద్ధతకు అది ప్రతిబింబం.

4. భారతదేశం ప్రజాస్వామ్య దేశం, చట్టనియమాలకు లోబడి ఇక్కడ పరిపాలన సాగుతుంది. స్వతంత్ర న్యాయవ్యవస్థపై మాకు అపారమైన గౌరవం, పూర్తి నమ్మకం ఉన్నాయి. చట్టపరంగా చెల్లుబాటయ్యే మా సంకల్పం గౌరవ సుప్రీంకోర్టు ద్వారా నిరూపితమవుతుందని మేము విశ్వసిస్తున్నాం.

**న్యూఢిల్లీ**
**మార్చి 03, 2020**

DISCLAIMER : This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.